క్లుప్తంగా

ఆడ పిల్లల రక్షణపై వ్యాసరచన పోటీలు



వ్యాసరచన పోటీలు రాస్తున్న విద్యార్థులు

రొంపిచెర్ల: ఆడపిల్లలను రక్షించండి అనే అంశంపై స్థానిక బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ఎంఈఓ శ్రీనివాసులు మాట్లాడుతూ, ఆడ పిల్లలను రక్షించడం, విద్యావంతులను చేయడం సమాజానికి ఎంతో అవసరమన్నారు. కుటుంబంలో మొదట మగబిడ్డ కంటే ఆడపిల్ల పుట్టాలని ప్రతి ఒక్కరు కోరుకోవాలన్నారు. వ్యాసరచన పోటీలో ఆల్ఫియా, వక్తృత్వ పోటీలలో భరత్ కుమార్, డ్రాయింగ్‌లో సుహానా ప్రథమ స్థానంలో నిలిచారు. వీరు ఈ నెల 5న చిత్తూరులో జిల్లా స్థాయి పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

నియామకం



నియామక పత్రాన్ని అందుకుంటున్న గోవిందన్

రామకుప్పం: కుప్పం నియోజక వర్గ వైఎస్సార్ సీపీ కురుబ సంఘం అధ్యక్షుడిగా రామకుప్పం మండలానికి చెందిన గోవిందన్‌ను నియమించినట్లు చిత్తూరు ఎమ్మెల్సీ భరత్ ఒక ప్రకటనలో తెలిపారు. నియోజక వర్గంలో కురుబ కులస్తుల అభ్యున్నతికి, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గోవిందన్ తెలిపారు.

ఆంజనేయస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ

గుడుపల్లె: మండలంలో గుడిచెంబగిరిలోని శ్రీ ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయాన్ని బుధవారం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ కేఆర్‌జే భరత్ దర్శించుకున్నారు. వేదపండితులు పూజలు చేసి ఆయనకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం కొడతనపల్లెలో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా తీర్చిదిద్దుతున్న క్రీడా మైదానాన్ని ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో సర్పంచ్ రామమూర్తి, ఇన్‌చార్జ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఇంటి స్థలాలను కేటాయించాలని వినతి

రామకుప్పం: మేజర్ గ్రామ పంచాయతీ రామకుప్పంలోని మిట్టపల్లె గ్రామస్తులకు ఇంటి నివాస స్థలాలను కేటాయించాలని జెడ్పీటీసీ సభ్యుడు నితిన్ రెడ్డి బుధవారం తహసీల్దార్ మురళికి వినతిపత్రం ఇచ్చారు. తిమ్మసముద్రం సమీపంలోని సర్వే నంబరు 5/1 భూమిలో నవరత్నాల పథకంలో భాగంగా జగనన్న కాలనీ ఏర్పాటు చేయాలని, అలాగే రామకుప్పంలో జగనన్న కాలనీలో ఇంటి పట్టాలను త్వరితగతిన మంజూరు చేయాలని కోరారు. తహసీల్దార్ సానుకూలంగా స్పందించారు. సర్వే నంబర్ 5/1 లో భూ సర్వే చేయించి పేదలకు ఇళ్లస్థలాలు కేటాయిస్తామన్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు వేణప్పగౌడు పాల్గొన్నారు.


కుష్ఠు నివారణపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రమ్మ

బైరెడ్డిపల్లె: కుష్ఠువ్యాధి నివారణపై బైరెడ్డిపల్లె మండల సమైఖ్య కార్యాలయంలో బుధవారం మహిళలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక పీహెచ్‌సీ హెల్త్ ఎడ్యుకేటర్ సావిత్రమ్మ మాట్లాడుతూ, శరీరంపై స్పర్శ లేకపోవడం, రాగి రంగు మచ్చలు ఉన్నపక్షంలో వైద్యాధికారులను సంప్రదించాలన్నారు. కుష్ఠు అని నిర్ధారణ అయితే క్రమం తప్పకుండా వైద్యుల పర్యవేక్షణలో మందులు వాడి ఆరోగ్యవంతులు కావచ్చన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష' సద్వినియోగం చేసుకోండి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ సుధీర్

కుప్పం: రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సుధీర్ కోరారు. బుధవారం స్థానిక 7,8వ వార్డుల్లో జగనన్న సురక్ష నిర్వహించారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని మరోసారి నిర్వహిస్తోందన్నారు. పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకుంటే ఉచితంగా వైద్యసేవలు, అవసరమైతే ఆరోగ్యశ్రీ సేవలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మునుస్వామి, స్థానిక కౌన్సిలర్లు గణపతి, నాగరాజ్, రంగయ్య, వెంకట్రామయ్య తదితరులు పాల్గొన్నారు.

కల్యాణోత్సవం

బైరెడ్డిపల్లె: వెంగంవారిపల్లె సమీపంలోని శ్రీ తిమ్మరాయస్వామి ఆలయంలో బుధవారం స్వామివారికి కల్యాణోత్సవం నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలతో అలంకరించిన కళ్యాణ వేదికపై శ్రీదేవి భూదేవి సమేత తిమ్మరాయస్వామి ఉత్సవ మూర్తులను కొలువుదీర్చి శాస్త్రోక్తంగా కల్యాణోత్సవాన్ని భక్త జన సందడి నడుమ నిర్వహించారు.

పింఛన్ల పెంపుతో కొండంత అండ

- ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఘనత జగనన్నదే
- మూడు వేల పింఛన్‌తో అవ్వాతాతాల మోముల్లో వెలుగులు
- పింఛన్ల పంపిణీ మహోత్సవంలో ఎమ్మెల్యే వెంకటేగౌడ
- ఎన్నికల కొత్త భిక్షగాళ్లను నమ్మొదని పిలుపు
- సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసిన లబ్ధిదారులు



పలమనేరు : మూడువేల పింఛన్ల పెంపు పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ తదితరులు

వి.కోట/పెద్దపంజాణి/పలమనేరు: గత టీడీపీ పాలనలో పింఛన్ల కోసం కాళ్లరిగేలా ప్రదక్షిణలు చేస్తున్నా మంజూరు చేసిన పాపానపోలేదని, జగనన్న అధికారంలోకి వచ్చాక అర్హులందరికీ ఇళ్ల ముంగిటే పింఛన్లు అందజేసి కొండంత అండనిచ్చిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికే దక్కిందని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. బుధవారం వి.కోట, పెద్దపంజాణి, పలమనేరు మండల కేంద్రాల్లో ఎమ్మెల్యే పింఛన్ల పంపిణీ మహోత్సవం నిర్వహించారు. కొత్త పింఛన్లు, పెంచిన పింఛన్లు, పాత పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. పెంచిన పింఛన్ల సొమ్ముకు సంబంధించి పోస్టర్లను పార్టీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అలాగే అవ్వాతాతలు, ఒంటరి మహిళలు, వితంతువులు, లబ్ధిదారులు ఆనందోత్సాహాల నడుమ సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడారు. ఆయా మండలాల్లో టీడీపీ పాలనలో ఇస్తున్న పింఛన్లు, ప్రస్తుతం వైఎస్సార్ సీపీ పాలనలో అర్హుల ముంగిటకే ఇస్తున్న పింఛన్ల సంఖ్యను, పింఛన్ల రూపేణా ప్రతి నెలా మండలాలకు ఇస్తున్న కోట్లాది రూపాయలను గణాంకాలతో సహా వివరించారు. 2019 మేనిఫెస్టోలో జగనన్న ఇచ్చిన హామీని నిలబెట్టుకుని పింఛన్ల సొమ్మును దశలవారీగా పెంచుతూ ఇప్పుడు రూ.3వేలు చేశారన్నారు. ఎన్నికల భిక్షగాళ్లను ప్రజలు నమ్మరాదన్నారు. చంద్రబాబు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కితే, ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని వాటిని సైతం నెరవేర్చి ప్రజల హృదయాల్లో జగనన్న చెక్కు చెదరని స్థానం సంపాదించుకున్నారన్నారు. ఇంటిలో ఓ పెద్దకొడుకులా అవ్వాతాతల, అక్కచెల్లెమ్మలకు అండగా నిలుస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని మరోసారి ఆశీర్వదించి రాబోవు ఎన్నికల్లో మళ్లీ పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంపీపీలు యువరాజు, రెడ్డెప్ప, రోజా జెడ్పీటీసీ సుష్మకీర్తి, పలమనేరు మున్సిపల్ చైర్‌పర్సన్ చాముండేశ్వరి, ఆస్పత్రి చైర్మన్ చెంగారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రంగన్న, మండీసుధా, సీనియర్ నాయకులు సుభాష్ చంద్రబోస్ తదితరులు మాట్లాడారు. రాష్ట్ర కార్యదర్శులు పీఎస్ నాగరాజు, ఎస్‌ఏ గౌస్, పార్టీ మండల కన్వీనర్లు బాలగురునాథ్, బాలాజీనాయుడు, వైస్ ఎంపీపీలు లక్ష్మణ్‌రెడ్డి, తమీమ్, జీడీబాబు, ఆంజమ్మ, జయశ్రీ, గజేంద్ర, జిల్లా సాంఘిక, సంక్షేమ సలహాదారుడు నరేంద్ర, మండల సచివాలయాల కన్వీనర్ కిషోర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్లు శ్రీరాములురెడ్డి, ఓబుల్‌రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు రహంతుల్లా, పలమనేరు పట్టణ కన్వీనర్ జాఫర్, హరినాథ్, వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి తమ్మిరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్లు రహీంఖాన్, రవి, కౌన్సిలర్లు, సర్పంచులు, ఎంపీటీసీలు, పట్టణ, రూరల్ మండల నేతలు, పలువురు నాయకులు, వివిధ శాఖల అధికారులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



పెద్దపంజాణి : ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

వైఎస్సార్ సీపీ నాయకుడికి పరామర్శ

పెద్దపంజాణికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు మాధవరెడ్డి అనారోగ్యానికి గురై స్వగృహంలో విశ్రాంతి పొందుతున్నట్టు తెలుసుకున్న ఎమ్మెల్యే ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించారు. ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.



వి.కోట: సమావేశానికి హాజరైన లబ్ధిదారులు



పెద్దపంజాణిలో..



పలమనేరులో..

ఉత్సాహంగా 'ఆడుదాం ఆంధ్రా'



పెద్దపంజాణి : క్రీడా పోటీలు ప్రారంభిస్తున్న ప్రజాప్రతినిధులు

పెద్దపంజాణి: మండలంలోని నాగిరెడ్డిపల్లె, పెద్దారికుంట, కొళత్తూరు సచివాలయాల పరిధిలో ఆడుదాం ఆంధ్రా పోటీలలో భాగంగా బుధవారం ఖో–ఖో, కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ పోటీలు నిర్వహించారు. క్రీడాకారులకు ఆటవస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ అబ్దుల్‌రహీం, ఎంఈఓ గోపాల్‌రెడ్డి, ఈఓపీఆర్డీ శారదాదేవి, సర్పంచులు భాస్కర్, రవికుమార్, కుమారమ్మ, ఎంపీటీసీ ఆదెమ్మ, గురుమూర్తి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గుడుపల్లె మోడల్ స్కూల్‌లో..

గుడుపల్లెలో..

గుడుపల్లె: స్థానిక మోడల్ మోడల్ స్కూల్ గ్రౌండ్‌లో బుధవారం క్రీడాపోటీలను కుప్పిగానిపల్లె గ్రామ యువతకు నిర్వహించారు. బ్యాడ్మింటన్, ఖో–ఖో పోటీల్లో తమ ప్రతిభ చాటారు. కార్యక్రమంలో ఎంపీడీఓ తాజ్ మస్రూర్, ఈఓపిఆర్‌డి శంకర్, కార్యదర్శులు శివశంకర్, అశోక్ పాల్గొన్నారు.


6 నుంచి క్రికెట్ టోర్నీ

సోమల: స్థానిక ఎస్‌కేవీస్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో ఈనెల 6 నుంచి దివంగత పెద్దిరెడ్డి భాస్కర్ రెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్‌ను పుంగనూరు నియోజకవర్గ స్థాయిలో నిర్వహించనున్నట్టు నిర్వాహకుడు షావలీ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. విన్నర్స్, రన్నర్స్ జట్లకు బహుమతిగా రూ. 39,999, రూ.19,999 ఇస్తామన్నారు. ఆసక్తి గల జట్లు ఈనెల 5వ తేదీలోపు జట్ల పేర్లను నమోదు చేసుకోవాలని, పూర్తి వివరాలకు 7075079415, 9581234604, 9966065854 సెల్ నంబర్లను సంప్రదించాలని కోరారు.

సారా ఊట ధ్వంసం

సోమల: మండలంలో సారా తయారీ స్థావరాలపై సిబ్బందితో కలిసి దాడి చేసినట్టు ఎస్‌ఐ వెంకట నరసింహులు బుధవారం తెలిపారు. 81 చిన్న ఉప్పరపల్లె పంచాయతీ గట్టువారిపల్లె సమీపంలో నిర్వహించిన దాడుల్లో 800 లీటర్ల ఊట ధ్వంసం చేసి, 20 లీటర్ల సారా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

చదువుతోనే మహిళా సాధికారత



కుప్పంరూరల్ : అడవి బూదుగూరులో..



పలమనేరు : ఉపాధ్యాయినులను సన్మానించిన బీసీ సంఘ నేతలు



గంగవరం : సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి నివాళులర్పిస్తున్న బీసీ నాయకులు, ఉద్యోగులు

- పలుచోట్ల ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి
- చిత్రపటానికి పూలమాలలు వేసి సేవల స్మరణ

కుప్పం రూరల్: చదువుతోనే మహిళా సాధికారత సాధ్యమని అడవిబూదుగూరు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబు అన్నారు. బుధవారం సావిత్రిబాయి పూలే జయంతి, జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయురాలు నాగమ్మను సన్మానించి ఆయన మాట్లాడారు. మహిళా విద్యకు సావిత్రిబాయి ఎంతగానో ఉద్యమించిందని ఆమె సేవలను ప్రస్తుతించారు. ఓ కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా బాగుపడాలంటే మహిళలు చదువుకోవడం ముఖ్యమన్నారు. తల్లిదండ్రుల కమిటీ చైర్‌పర్సన్ దివ్యభారతి, ఉపాధ్యాయులు విజయేంద్రరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

పలమనేరులో..

పలమనేరు: బీసీ సంఘ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 193వ జయంతిని స్థానిక లయన్స్ సేవా కేంద్రంలో బుధవారం నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నియోజకవర్గంలోని 15మంది ఉపాధ్యాయినులకు ఘనంగా సన్మానించారు. పట్టణానికి చెందిన ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ శారద మాట్లాడారు. అలాగే స్థానిక కళామందిరంలో తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి ఆధ్వర్యంలోనూ ఇదే నిర్వహించారు. తులసీనాథం నాయుడు, పుష్ప, ఎంబీసీ రాష్ట్ర అధ్యక్షులు రవి పూసల, కుమార్, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

గంగవరంలో..

గంగవరం: జిల్లా ఓబీసీ ఉద్యోగుల సంఘం మండలంలోని ఓ ప్రైవేట్ కళాశాలలో విద్యార్థులతో కలిసి సావిత్రీబాయి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించింది. జిల్లా ఓబీసీ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు లక్ష్మీపతియాదవ్ మాట్లాడుతూ, ఎన్నో అవమానాలు, అవరోధాలు ఎదుర్కొని మహిళల ఆత్మగౌరవాన్ని నిలిపిన మహాత్మురాలు సావిత్రీబాయి పూలే అని స్మరించారు.సంఘం నాయకులు వెంకటక్రిష్ణయ్య, రాజశేఖర్, మునిరాజులు, బాలకృష్ణ, చాణక్య తదితరులు పాల్గొన్నారు.

పెద్దపంజాణి మండలంలో..

పెద్దపంజాణి: మండలంలోని ముత్తుకూరు, నాగిరెడ్డిపల్లె పాఠశాలల్లో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి హెచ్‌ఎంలు బాబురెడ్డి, దాస్ పుష్పాంజలి ఘటించి మాట్లాడారు. అనంతరం ఆయా పాఠశాలల ఉపాధ్యాయినులను సన్మానించారు. ఉపాధ్యాయులు మీనాక్షి, వాణిశ్రీ, గంగాధరం, ఆంజప్ప, మాధవన్, రాజేష్, గురుప్రసాద్, నారాయణస్వామి, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

చౌడేపల్లెలో..

చౌడేపల్లె: స్థానిక ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం నాగరాజ రెడ్డి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహించారు.మహిళా టీచర్లను సన్మానించారు. ఉపాధ్యాయినులు అరుణకుమారి, విజయలక్ష్మి, పూర్ణిమ, సుమిత్ర, కవిత, కళ్యాణ భారతి ,ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.

సదుంలో..

సదుం: మండలంలోని ఎంజేపీ గురుకుల పాఠశాలలో సావిత్రీబాయి పూలే చిత్రపటానికి ప్రిన్సిపల్ శ్రీనివాసులు రెడ్డి, ఉపాధ్యాయులు పూలమాల వేసి, నివాళులు అర్పించారు. బాలికల విద్య ప్రోత్సాహకానికి ఆమె చేసిన సేవలను కొనియాడారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: స్థానిక ఆర్టీసీ బస్టాండ్‌లో రాయలసీమ జిల్లాల బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి బంగారు నారాయణస్వామి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను నిర్వహించారు. విద్యావేత్త రఘునాథ్, మండల బీసీ సంఘం అధ్యక్షుడు నూరేషా, చంద్రశేఖర్ అచారి, మల్లేపల్లె వెంకటేష్, మీనాక్షి, అరుణ, రాజన్న, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.



పెద్దపంజాణి : ఉపాధ్యాయినులను సన్మానిస్తున్న హెచ్‌ఎం బాబురెడ్డి



చౌడేపల్లె ఉన్నత పాఠశాలలో..



రొంపిచెర్లలో..

బాబు ష్యూరిటీని నమ్మితే

మునగడం గ్యారెంటీ

- 35 ఏళ్లలో ఆయన ఏం చేశారు?
- కుప్పానికి నీళ్లు, పరిశ్రమలు తేవడంలో అట్టర్‌ఫ్లాప్
- వైఎస్సార్ సీపీ పాలనలోనే హంద్రీ–నీవా కల సాకారం
- అవకాశం ఉన్న చెరువులన్నింటికీ నీళ్లు
- ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్



మాట్లాడుతున్న ఎంపీ రెడ్డెప్ప

శాంతిపురం: ఓట్ల కోసం జిమ్మిక్కులు చేసే చంద్రబాబునాయుడు ఇస్తున్న బూటకపు ష్యూరిటీలను నమ్మితే ప్రజలు నిండా మునగడం గ్యారెంటీ అని చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్ చెప్పారు. మండలంలో కొత్త పింఛన్లు, పెరిగిన పింఛన్లను బుధవారం మండల సచివాలయ మైదానంలో వారు పంపిణీ చేశారు. భరత్ మాట్లాడుతూ, 2014లో 600 పైచిలుకు హామీలతో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు కుర్చీ ఎక్కగానే హామీలను అటకెక్కించి, ప్రజలను దగా చేశారని విమర్శించారు. మళ్లీ ఎన్నికలు రాగానే కొత్త హామీలతో జనాన్ని ఏమార్చే ప్రయత్నం చేస్తున్నాడని చెప్పారు. మూడు రోజుల క్రితం కుప్పానికి వచ్చిన స్థానిక ఎమ్మెల్యే గత 35 ఏళ్లలో ఎందుకు కుప్పానికి నదీ జలాలు, ఒక్క భారీ పరిశ్రమను కూడా తేలేకపోయారని విమర్శించారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి వచ్చాక సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం హంద్రీ–నీవా కాలువ కల సాకారమైందన్నారు. ఈ కాలువ పనులు పూర్తి చేసి మరో 10 రోజుల్లో కుప్పం నియోజకవర్గానికి కృష్ణానది నీటిని అందిస్తోందన్నారు. అవకాశం ఉన్న అన్ని చెరువులకు వరుసగా నీటిని నింపుతామన్నారు. కుప్పం ప్రజలకు కావాల్సిన కనీస వసతులు కల్పించలేని చంద్రబాబు ఇక్కడ విమానాశ్రయం కట్టి విదేశాలకు కూరగాయలు పంపుతామని, ప్రపంచంతో అనుసంధానం చేస్తామని గారడీ చేస్తున్నారని విమర్శించారు. ఆయన సీఎంగా ఉంటూ విమానాశ్రయం, టైడిల్ సిల్క్, ఇతర పరిశ్రమల పేరుతో లాక్కున్న భూములకు పరిహారం కూడా ఇవ్వలేదని దుయ్యబట్టారు. ప్రతి కుటుంబానికి మేలు చేసిన తమ ప్రభుత్వానికి అండగా ప్రజలందరూ నిలవాలని కోరారు.

వివక్ష లేకుండా కుప్పానికి సంక్షేమం : ఎంపీ

గత ఎన్నికల్లో కుప్పం ప్రజలు తమ పార్టీని ఓడించినా ఎలాంటి వివక్ష లేకుండా ఒక్కో గ్రామ సచివాలయ పరిధిలో రూ.20 కోట్లకు మించిన సంక్షేమ ఫలాలను ఇక్కడి ప్రజలకు సీఎం అందించారని ఎంపీ రెడ్డెప్ప అన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని పార్టీని ఆశీర్వదించాలని కోరారు. నియోజకవర్గ పరిశీలకుడు మొగసాల రెడ్డెప్ప, జెడ్పీటీసీ శ్రీనివాసులు, రెస్కో వైస్ చైర్మన్ కోదండరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ బుల్లెట్ దండపాణి, రాష్ట్ర కార్పొరేషన్ల డైరెక్టర్లు చంగప్ప, పెద్దన్న, సుబ్బరాజులు, కృష్ణమూర్తి, సుకుమార్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ కార్యకర్తలను నిలదీయండి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వెంకటేగౌడ

పలమనేరు: టీ కొట్లు, హోటళ్లలో టీడీపీకి అనుకూలంగా మౌత్ పబ్లిసిటీ చేసే టీడీపీ కార్యకర్తలను ప్రతి వైఎస్సార్‌సీపీ కార్యకర్త నిలదీయాలని, చంద్రబాబు తన పాలనలో ప్రజలకు ఏం చేశాడో సూటిగా ప్రశ్నించాలని పలమనేరు ఎమ్మెల్యే వెంకటేగౌడ పిలుపునిచ్చారు. మండలంలోని కొలమాసనపల్లెలో బుధవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఆ పంచాయతీలో వైఎస్సార్ సీపీ పాలనలో ప్రజలకు చేసిన మేలును పట్టిక రూపంలో పథకాల వారీగా ఆయన వివరించారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, గత టీడీపీ పాలనకు, ప్రస్తుత తమ జగనన్న పాలనకు ఉన్న తేడాను జనం గమనించాలన్నారు. ఎన్నికలొస్తే ఆచరణకు సాధ్యం కాని హామీలను గుప్పించే చంద్రబాబును ముఖ్యంగా మహిళలు నమ్మరాదన్నారు. బ్యాంకులో తాకట్టు పెట్టిన నగలను విడిపిస్తానని, డ్వాక్రా రుణాలను మాఫీ చేస్తానని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని చంద్రబాబు నెరవేర్చలేదని గుర్తుచేశారు. తమ ప్రభుత్వం నాలుగేళ్ల పాలనలో ఈ పంచాయతీకే రూ.16 కోట్లు ఇచ్చిందని, అలాగే 274 పక్కా ఇళ్లను నిర్మించిందని, కొలమాసనపల్లె, కల్లాడు సచివాలయాల పరిధిలో అన్ని పథకాల ద్వారా రూ.52కోట్లు, అభివృద్ధి కోసం రూ.3.98 కోట్లను ఖర్చు చేసినట్టు ప్రజలకు వివరించారు. టీటీడీ ఇందులో పది శాతం కూడా చేయలేదనేది ప్రజలు గుర్తెరగాలని విజ్ఞప్తి చేశారు. మండల కన్వీనర్ బాలాజీ నాయుడు, ఉపాధ్యక్షులు జె.అమరనాథ రెడ్డి, ఎంపీపీ రోజా, జెడ్పీటీసీ మల్లిక, సర్పంచ్ గోవిందుస్వామి, వైస్ సర్పంచ్ నరసింహారెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాసులు, నాయ కులు సుభాష్ చంద్రబోస్, విశ్వనాథ రెడ్డి, చెంగారెడ్డి, మనోజ్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, మునిరత్నం, ధనుంజయ, సంతోష, మధు,రామచంద్ర, మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

సామాజిక పింఛన్లకు రూ.15.79కోట్లు



మాట్లాడుతున్న ఎంపీపీ రామమూర్తి



హాజరైన లబ్ధిదారులు

చౌడేపల్లె: పెంచిన పింఛన్లను బుధవారం స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో ఎంపీపీ రామమూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు దామోదరరాజు పంపిణీ చేసి మాట్లాడారు. ప్రతి నెలా మండలంలోని 6680 మందికి రూ.15.79 కోట్ల మేరకు పింఛన్ల రూపేణా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గతంలో పంపిణీ చేస్తున్న పెన్షన్లతో అర్హులైన 88 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరయ్యాయన్నారు. వైస్ ఎంపీపీ నరసింహులు యాదవ్, సుధాకర్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్ అంజిబాబు, జేఏసీఎస్ కన్వీనర్ రుక్మిణమ్మ, సింగిల్‌విండో చైర్మన్ రవిచంద్రారెడ్డి, పీహెచ్‌సీ కమిటీ చైర్మన్ కళ్యాణ్, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు నాగరాజ, రాష్ట్ర డైరెక్టర్ మంజునాథ్, డీసీసీబీ డైరెక్టర్ రమేష్‌నాయుడు, వీరలింగాయత్ జంగమ సంఘ జిల్లా అధ్యక్షుడు నాగరాజ, ఎంపీడీఓ సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ



చెక్ అందజేస్తున్న చేస్తున్న పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి

సదుం: మండలంలోని బూరగమందలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును వ్యవసాయ సలహా మండలి జిల్లా సభ్యుడు పెద్దిరెడ్డి సుధీర్‌రెడ్డి బుధవారం సాయంత్రం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన సౌమ్య కుమారుడు గుణవ్ ఇటీవల ఆస్పత్రి పాలయ్యాడు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చొరవతో వైద్యసాయానికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.5 లక్షలు మంజూరైంది. చెక్‌ను సుధీర్‌రెడ్డి అందజేశారు. అనంతరం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరమణ, వైస్ సర్పంచ్ హరిత, జేసీఎస్ మండల ఇన్‌చార్జి ప్రకాష్‌రెడ్డి, నాయకులు రెడ్డెప్పరెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, వెంకటరెడ్డి, రంగారెడ్డి, తేజారెడ్డి, గణేష్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, బాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



పులిచెర్లలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

పులిచెర్లలో పింఛన్లు..

పులిచెర్ల(కల్లూరు): కొత్తగా పెంచిన పింఛన్లను మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేసి మాట్లాడారు. సీఎం ఇచ్చిన మాటను నిలబెట్టుకుని పింఛను రూ.3వేలకు పెంచారన్నారు. మండలానికి కొత్తగా 93 పింఛన్లు మంజూరు చేశారన్నారు. పార్టీ మండల కన్వీనర్ నాదమునిరెడ్డి, జిల్లా వైఎస్సార్ సీపీ ఉపాధ్యక్షుడు హేమసుందరరెడ్డి, ముర్వత్ బాషా, నాగరాజ ప్రసాద్, వైస్ ఎంపీపీలు రాశిప్రసాద్, ఈశ్వరి, కో–ఆప్షన్ సభ్యులు సైపుల్లా, ఎంపీటీసీలు పోకలచంద్ర, రెడ్డి అహమ్మద్, సర్పంచులు రాణెమ్మ, షుకూర్, ఎంపీడీఓ రాజశేఖర్ బాబు, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

నివాళి

పెద్దపంజాణి: బసవరాజుకండ్రిగకు చెందిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు బాబు విజయదేవరెడ్డి మంగళవారం రాత్రి మరణించారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీపీ విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్ రమేష్‌బాబు తదితరులు బుధవారం నివాళులు అర్పించారు.